# ఘనంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 23**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ,విద్య శాఖల మంత్రి వర్యులు నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో బాపట్ల బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొల్లపల శ్రీనివాసరావు మండల పార్టీ అధ్యక్షుడు ముక్కాల సాంబశివరావు . ఏపూరి ఆంద్రియ నక్కల వెంకటస్వామి మల్లం సరోజినీ జీవన మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# వైసీపీ బీసీ సెల్ అసెంబ్లీ అధ్యక్షుడిగా రాఘవ



**వేటపాలెం, జనవరి 23,(పెన్ పవర్):**

వైసీపీ చీరాల నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడిగా పందిళ్ళపల్లికి చెందిన వైసీపీ నాయకుడు సాధు రాఘవ నియమితులయ్యారు. వైసీపీ అధినేత వైఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ కేంద్ర కార్యాలయం బుధవారం ప్రకటించింది. ఈ సందర్భంగా రాఘవ గురువారం మీడియాతో మాట్లాడుతూ చీరాల వైసీపీ ఇంచార్జి కరణం వెంకటేష్ బాబు తనపై నమ్మకం ఉంచి బీసీ సెల్ అధ్యక్షుడిగా ఎంపికకు సహకరించినందులకు ధన్యవాదాలు తెలియజేసి నియోజకవర్గంలో వైసీపీ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. బీసీ సెల్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా రాఘవకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



**చీరాల, జనవరి 23 (పెన్ పవర్)**

స్వాతంత్ర్య సమరయోధుడు, సాయుధ పోరాట యోధుడు నేతాజీ సుభాస్ చంద్రబోస్ 128వ జయంతి సందర్భంగా చీరాల ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 35 మంది పేద వృద్ధులకు గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. ముందుగా గ్రౌండ్ నందు నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, అమరా వీరాంజనేయులు, వలివేటి మురళీకృష్ణ, చింతా రమేష్, గుద్దంటి రమేష్, పూర్ణా, డి.వి. సురేష్, శ్రీనివాసరావు, తిరుపతిరావు, రామబ్రహ్మం, రాముడు, రవి, భాస్కర్, ప్రసాద్, సుబ్బారావు, నాగేశ్వరరావు, కాటమరాజు, వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

# పందిళ్ళపల్లిలో గ్రామసభలో పాల్గొన్న కూటమి నాయకులు






**వేటపాలెం,పెన్ పవర్,జనవరి 23**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా గురువారం గ్రామ పంచాయతీలో గ్రామ సెక్రెటరీ మాల్యాద్రి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల కార్యక్రమాలకు సంబంధించి ఈ నెలలో నిర్వహించిన మూడవ గ్రామ సభకు చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆదేశాలనుసారం పందిళ్ళపల్లి ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొనడం జరిగినది. ఈ సభ నందు రాబోయే కాలంలో పందిళ్ళపల్లి గ్రామంలో చేయవలసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు, పరిష్కారం కానటువంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా డాక్యుమెంట్ రూపంలో కొన్ని తీర్మానాలు చేయించడం జరిగినది.ఈ కార్యక్రమంలో టిడిపి వేటపాలెం మండల అధ్యక్షులు బొగ్గుల పార్థసారథి, జనసేన నాయకులు ఆర్ కే నాయుడు, వేటపాలెం మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి పల్లపోలు శ్రీనివాసరావు, టిడిపి పందులపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు పేరిశెట్ల బాలచంద్ర, జనసేన యువ నాయకులు పసుపులేటి సాయి, టిడిపి నాయకులు గుత్తి లింగమూర్తి, యారసు బసవేశ్వర రావు, బ్రహ్మం, జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా చేనేత వికాస విభాగ ప్రధాన కార్యదర్శి దొగుపత్తి లలిత్ కుమార్, చెరుకూరి లోకేష్ మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# అట్టహాసంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు













**వేటపాలెం, చీరాల, జనవరి 23 (పెన్ పవర్)**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మానవ వనరుల అభివృద్ధి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖా మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు రోజు సందర్భంగా నియోజకవర్గంలో చీరాల నియోజక వర్గం అధికార ప్రతినిధి మాద్దులూరి మహేంద్రనాథ్, ఆప్కో చైర్ పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత ఆధ్వర్యంలో గురువారం అట్టహాసంగా జరిగాయి. చీరాల నియోజకవర్గ టీడీపీ అధికార ప్రతినిధి డా. మహేద్రనాథ్ ఆధ్వర్యలో పట్టణంలోని గడియారస్థంభం సెంటర్లో 42 కేజీల భారీ కేక్ ను కట్ చేసి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం మంత్రి లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని చీరాల ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేంద్రనాథ్ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నామని, క్రీస్తు పూర్వం క్రీస్తుశకం లాగా యువగళం ముందు.. యువగళం తర్వాత అన్నట్లు నారా లోకేష్ పాదయాత్ర సాగిందని, వేల కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసి ప్రజల కష్టాలను తెలుసుకున్నారని అన్నారు. పుట్టినరోజున కూడా దావోస్ లో రాష్ట్రం కోసం లోకేష్ పర్యటిస్తున్నారని, ఆయనకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నమన్నారు. రాష్ట్ర దశ దిశా మార్చేందుకు కృషి చేస్తూ ఆ దిశగా లోకేష్ బాబు పని చేస్తున్నారని, చీరాల అభివృద్ధి ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అజెండా అని, గత పాలకుల పాలన ప్రజలకు శాపంగా మారిందని తెలిపారు. చీరాల ప్రజల సమస్యలను పరిష్కరించడమే తమ ప్రధాన లక్ష్యమని, నియోజకవర్గం అభివృద్ధికి ప్రభుత్వం నుండి పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. అనంతరం జాంద్రపేట హైస్కూల్ నందు విద్యార్థులకు బుక్స్, పెన్స్ పంపిణీ చేశారు. నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా వేటపాలెం దేశాయిపేట పంచాయతీ నీలకంఠపురం నందు గల అనాథ వృద్ధ శరణాలయం నందు వృద్ధులకు దుప్పట్లు, ఫ్రూట్స్ పంపిణీ చేసి మధ్యాహ్న భోజనం అందజేశారు. అనంతరం వేటపాలెం రైల్వేస్టేషన్ సమీపంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులకు బుక్స్, పెన్స్ డిస్ట్రిబ్యూషన్ చేశారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్స్ సొసైటీ కార్పొరేషన్ చైర్‌పర్సన్ డా. సజ్జా హేమలత, చీరాల పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, పల్లపోలు శ్రీనివాసరావు, దోగుపర్తి బాలకృష్ణ, ఆవుల అశోక్, తెలుగుదేశం, జనసేన, బిజెపి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూలీల బకాయిలు తక్షణమే విడుదల చెయ్యాలి




**చీరాల పెన్ పవర్, జనవరి 23**

హమాలీ వర్కర్స్ కు పెంచిన కూలీ రేట్ల సర్క్యులర్ ను తక్షణమే ప్రభుత్వం జారీ చెయ్యాలని హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బాసి పైడయ్య అన్నారు.. గురువారం ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద ప్రభుత్వం హమాలీ వర్కర్స్ కి తక్షణమే కూలీ రేట్లు పెంచాలని కోరుతూ నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బాసి పైడయ్య మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ప్రభుత్వం హమాలీ వర్కర్స్ కి కూలీ రెట్లు పెంచాల్సి ఉండగా అగ్రిమెంట్ గడువు పూర్తి అయ్యి ఏడాది దాటిన పలు చర్చల తర్వాత కూలీ రేట్లు పెంచి ప్రభుత్వ సర్క్యులర్ జారీ చెయ్యకుండా నిమ్మకు నీరెత్తినట్లు ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు.. పౌర సరఫరాల శాఖ మంత్రిని కలసి సివిల్ సప్లైస్ హమాలీ వర్కర్స్ సమస్యలు తెలిపినప్పటికి సత్వరమే పరిష్కరిస్తానని నేటికీ సర్క్యులర్ జారీ చెయ్యలేదని, ప్రభుత్వం కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అన్నారు.. 2024 జనవరి ఒకటవ తేదీ నుంచి కార్మికులకు రావలసిన వేతన బకాయిలతో పాటు పెంచిన కూలీ రేట్లతో కూడిన సర్క్యులర్ ను ప్రభుత్వం తక్షణమే జారీ చెయ్యాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఏఐటీయూసీ ఆద్వర్యంలో సివిల్ సప్లైస్ హమాలీ వర్కర్స్ యూనియన్ జనవరి 10వ తేదీన సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేసి,సమస్య పరిష్కారం కాకపోతే జనవరి 21తరువాత ఎప్పుడైనా తాము సమ్మెలోకి వెళతామని ఆనాడే ప్రభుత్వానికి చెప్పడం జరిగిందని నేటికీ ప్రభుత్వం సర్క్యులర్ జారీ చెయ్యనందున తప్పనిసరి పరిస్థితుల్లో కార్మికులను సమ్మెలోకి ప్రభుత్వమే నెడుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నిద్రబింగి వెంకటరమణ, కార్యదర్శి నిమ్మశీను,మేస్త్రి పట్నాన రమణ,నిద్రభింగి అప్పన్న,కార్మికులు పాల్గొన్నారు.




# జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో అవగాహన కల్పించిన పరంధామ రెడ్డి





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 23**

పిట్టలవానిపాలెం లో గల కేర్ యోగ నేచురోపతి మెడికల్ కాలేజ్ విద్యార్థులకు రహదరి భద్రత పై అవగహన సదస్సు జరిగింది. డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ టి. కె. పరందామ రెడ్డి అధ్యక్షన జరిగిన ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రోడ్ రుల్స్ పాటిస్తూ మిగిలిన వారికి ఆదర్శప్రాయం గా ఉండాలని తెలిపారు. యువత ఎక్కువగా ఆక్సిడెంట్స్‌కి గురి అవుతున్నారని, రోడ్ రూల్స్ పాటించకపోవడమే దీనికి కారణమని అన్నారు. చట్టాలు ఉన్నది ప్రజల రక్షణ కోసమేనని వాటిని గౌరవించాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఆయన అన్నారు. 2 వీలర్ నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలని, 4 వీలర్ నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చెయ్యడం అత్యంత ప్రమాదకరమని ఆయన విద్యార్థులకు వివరించారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి.బి. వి. రంగా రావు మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని అయన తెలిపారు. ఆక్సిడెంట్స్ జరగడానికి గల పలు కారణాలను ఎం.వి.ఐ విద్యార్థులకు వివరించారు.

# దాసరి వెంకట్రావుకు జిల్లా పదవి దక్కేనా గాదె






**పర్చూరు,పెన్ పవర్, జనవరి 23**

పర్చూరు ప్రాంతం ప్రజా పోరాటాల పురిటి గడ్డ. ఎందరో ప్రజా నాయకులను కన్న నేల. ఈ పచ్చని పాడి పంటల ప్రాంతంలో ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన అసామాన్య నాయకుడు దాసరి వెంకట్రావు.తాను జన్మించిన నాటి నుండి కుటుంబ వారసత్వంగా ఈ ప్రాంత రాజకీయాలపై చక్కటి అవగాహన కలిగిన వ్యక్తి. తన మంచితనంతో పదిమందిని కూడగట్టడంలో ముందుంటాడు. అనేక సమస్యలపై ఈ ప్రాంత వాసులకు అనేక సూచనలిచ్చే యువకుడు దాసరి వెంకట్రావుముఖ్యంగా రైతులన్నా, వ్యవసాయమన్నా ఎంతో ఇష్టం. ఇక ప్రజా సేవంటే చెప్పలేనంత మక్కువ. వైసిపీ స్థాపన నాటి నుండే తానే ఒక బలమైన కార్యకర్తగా మెలిగాడు. జననేత జగనన్న నడిచే మార్గంలో ప్రయానించాడు. జగనన్న పాదయాత్ర స్ఫూర్తితో ముందుకు కదిలాడు. యువ కెరటమై పదిమందిని కదిలించాడు. ఇప్పటికీ చైతన్యం చేస్తూనే వున్నాడు. పర్చూరు నియోజకవర్గ వైసిపీ సోషల్ మీడియా కన్వీనర్ గా అసామాన్య సేవలందించాడు. ప్రతి వైసిపీ కార్యకర్తకు అందుబాటులో వున్నాడు. పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమంలో పాల్గొన్నాడు. ప్రతీ విషయాన్ని సోషల్ మీడియా కేంద్రంగా మలిచాడు. పర్చూరు నియోజకవర్గంలో వైసిపీ జెండా ఎగురుతూనే వుండాలని తలచే బలమైన విశ్వాసం వున్న కాపు నాయకుడు దాసరి వెంకట్రావు నాయకులు ఎంతమంది మారినా, మారుతున్నా గానీ వైసిపీ జెండా, ఎజెండా పై నమ్మకంతో పని చేస్తూనే వున్నాడు. ఎవరైనా వైసిపి పార్టీ గురించి అడిగితే కడుపునిండేంతగా మాట్లాడతాడు. యేనాడూ ఏ పదవీ ఆశించకుండా తన జేబులోంచి తీసిన ప్రతి రూపాయిని వైసిపీ పార్టీ బాగుకోసం ఖర్చుపెట్టిన నిఖారస్సయిన మనిషి దాసరి వెంకట్రావు. ఎప్పటికైనా పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గం పై వైసిపి జెండా ఎగరాలి అని తపించే దాసరి వెంకటరావుకు నియోజకవర్గంలో బలమైన అనుచరులు వున్నారు. క్యాడర్ వుంది. కాపులు తన వెంట నడుస్తారు. రైతులు, చిన్న సన్నకారు వ్యాపారులు కూడ దాసరి వెంకట్రావును ఆదరిస్తారు. పర్చూరు వైసిపీ నూతన వైసిపీ ఇంచార్జి గా నియమితులైన శ్రీ గాదె మధుసూదన రెడ్డి గారు పార్టీకోసం శ్రమిస్తున్న దాసరి వెంకట్రావు సేవలను పార్టీ పరంగా గుర్తించాలి. వెంకట్రావు వంటి వైసిపీ నాయకులు నియోజకవర్గంలో బలమైన పదవిలో ఉంటే పార్టీకి ఎంతో లాభదాయకం. ఇప్పటికైనా వైసిపీ అధిష్టానం ఆలోచించాలి. పార్టీ బలోపేతం కావాలంటే దాసరి వెంకట్రావు కు జిల్లా స్థాయి పదవి ఉండాలి. జిల్లాలో ఇటువంటి నాయకుడు కార్యకర్తలకు అండగా ఉండాలి. యువకులు, వైసిపీ నాయకులు, కార్యకర్తలు దాసరి వెంకట్రావు కు తగిన పార్టీ పదవి వుండాలని ఆశిస్తున్నారు. వైసిపీ అధిష్టానం ఆలోచించి తగిన నిర్ణయాన్ని త్వరగా ప్రకటించి వైసిపీ కార్యకర్తలకు నూతన ఉత్తేజాన్ని అందిస్తుందని ఆశిద్దాము.

## చీరాలలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**చీరాల, జనవరి 23 (పెన్ పవర్):**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు చీరాల నియోజకవర్గంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు దోగిపర్తి బాలకృష్ణ ఆధ్వర్యంలో చీరాల టౌన్ అధ్యక్షుడు గజవల్లి శ్రీను అధ్యక్షతన బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు రైల్వేస్టేషన్ వద్ద కేక్ కట్ చేసి మంత్రి లోకేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం 50 మంది నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారతదేశ కీర్తి కిరీటాల్లో నేతాజీ ఒకరు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 23**

భారతదేశం యొక్క కీర్తి కిరీటాల్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఒకరు అని కర్లపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇనకొల్లుపోలీసు రావు అన్నారు. గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ యొక్క జయంతి వేడుకలను ఆ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి భారతదేశం యొక్క స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన మహానుభావుల్లో నేతాజీ ఒకరు అన్నారు. ఈ సందర్భంగా పోలీసు రావు మాట్లాడుతూ బాల్యము నుండి విద్యార్థులు దేశభక్తిని పెంపొందించడానికి నేతాజీ ఒక ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ఏం. ఇందుమతి, డిఎల్ ప్రసన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసిన ఉపాధ్యాయులు.

## సుభాష్ చంద్రబోస్ ఆశయాలను కొనసాగిస్తాం



**చీరాల, జనవరి 23 (పెన్ పవర్)**

నేతాజీ సేవా సమితి ద్వారా సుభాష్ చంద్రబోస్ ఆశయాలను కొనసాగిస్తామని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. గురువారం నేతాజీ 128వ జయంతిని పురస్కరించుకొని పేరాలలోని జనరధం కూడలిలో ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దేశానికి సేవ చేసిన ఎంతోమంది మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని సమాజసేవలో ముందుండాలని అన్నారు. నేటి విద్యార్థులు తప్పనిసరిగా స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రలను చదివి వారి యొక్క జీవితపు నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం అందరికీ స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు చుండూరి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి పవని భాను చంద్ర మూర్తి, మణి బాబు, కనపర్తి రామారావు, చంద్రమౌళి, సర్విశెట్టి సుబ్బరామయ్య, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో అవగాహన కల్పించిన పరంధామ రెడ్డి

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 23**

పిట్టలవానిపాలెం లో గల కేర్ యోగ నేచురోపతి మెడికల్ కాలేజ్ విద్యార్థులకు రహదరి భద్రత పై అవగహన సదస్సు జరిగింది. డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ టి. కె. పరందామ రెడ్డి అధ్యక్షన జరిగిన ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రోడ్ రుల్స్ పాటిస్తూ మిగిలిన వారికి ఆదర్శప్రాయం గా ఉండాలని తెలిపారు. యువత ఎక్కువగా ఆక్సిడెంట్స్ కి గురి అవుతున్నారని, రోడ్ రూల్స్ పాటించకపోవడమే దీనికి కారణమని అన్నారు. చట్టాలు ఉన్నది ప్రజల రక్షణ కోసమేనని వాటిని గౌరవించాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఆయన అన్నారు. 2 వీలర్ నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలని, 4 వీలర్ నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చెయ్యడం అత్యంత ప్రమాదకరమని ఆయన విద్యార్థులకు వివరించారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి.బి.వి. రంగా రావు మాట్లాడుతూ డ్రైవింగ్ లైసన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని అయన తెలిపారు. ఆక్సిడెంట్స్ జరగడానికి గల పలు కారణాలను ఎం.వి.ఐ విద్యార్థులకు వివరించారు. రోడ్ సేఫ్టీ మెడికల్ ఆఫీసర్ నరేంద్ర.




## అగ్రికల్చర్ ఆహారం తీసుకోండి.. ఆరోగ్యంగా జీవించండి: విద్యార్థిని శ్రీ కన్య వెల్లడి



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 23**

ఎటువంటి రసాయనాలు లేకుండా స్వచ్ఛమైన వ్యవసాయం చేసి పండించిన పంటలే మావి. సాధారణంగా కూరగాయలకు కానీ, ఆకుకూరలకు కానీ రైతులు రసాయనాలు వాడుతుంటారు కానీ మేము ఎటువంటి రసాయనాలు వాడకుండా స్వచ్ఛమైన కూరగాయలు మరియు ఇతర ఆహార పదార్థాలను విక్రయిస్తున్నామని కర్లపాలెం రోడ్డులోని అగ్రికల్చర్ కళాశాల విద్యార్థిని శ్రీ కన్య అన్నారు. ఈవీఎల్పి ట్రైనింగ్ లో భాగంగా కళాశాల ఎదుట విద్యార్థులు చిన్నపాటి దుకాణాలను ఏర్పాటు చేసి ఆకుకూరలు మల్టీ గ్రైన్స్ తో తయారుచేసిన ఆహార పదార్థాలను విక్రయిస్తున్నట్లు విద్యార్థిని శ్రీ కన్య తెలిపారు. బాపట్ల పట్టణ ప్రజలు తమ కళాశాల వద్దకు వచ్చి ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు మరియు కూరగాయలను తక్కువ ధరకు కొనుగోలు చేయాలని విద్యార్థిని శ్రీ కన్య పిలుపునిచ్చారు. రైతులు ఎటువంటి రసాయనాలను వాడకుండా స్వచ్ఛమైన పంటను పండించాలని శ్రీ కన్య అభిప్రాయపడ్డారు. తమ వద్ద ఆర్డర్లపై కూడా కూరగాయలు మరియు ఆహార పదార్థాలు విక్రయిస్తామని విద్యార్థులు తెలిపారు. అంతేకాకుండా తమ విద్యార్థులంతా కలసి పూల మొక్కలు మరియు ఇంట్లో ఏర్పాటు చేసుకునే ప్లాంటేషన్ కూడా కళాశాల వద్ద ఏర్పాటు చేశామని అన్నారు. ఆర్డలపై వాటన్నిటిని విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఫైనల్ ఇయర్ విద్యార్థులు శిరీష, లావణ్య, శ్రావణి పాల్గొన్నారు...

## మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు

**చిన్నగంజాం,పెన్ పవర్,జనవరి 23**

చిన్నగంజాంలో టీడీపీ మండల అధ్యక్షుడు పొద వీరయ్య ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యకర్తలు అభిమానులు కలిసి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా వీరయ్య దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రగతి కోసం బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న గొప్ప వ్యక్తి నారా లోకేశ్ అని కొనియాడారు.



# దేశ ప్రజలకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి శుభాకాంక్షలు

## బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమసంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు




**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 23**

స్వాతంత్ర్య సమర యోధులలో అగ్రగణ్యుడు, అజాద్ హింద్ ఫౌజ్ సృష్టికర్త, తిరుగులేని యోధునిగా భారతీయుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకొని దేశానికి శాశ్వత నేతాజీ గా పిలువబడే నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా బాపట్ల పట్టణం విజయలక్ష్మి పురం లోని బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయంలో అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ఆధ్వర్యంలో మాజీ సైనికులు ఘనంగా నిర్వహించారు. అమర వీరుడు సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలలతో నివాళులు అర్పించి, వారి వీరోచిత పోరాటాలను స్మరించుకుంటూ సైనికులు సెల్యూట్ చేసారు. ఈ సందర్భంగా జిల్లా సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమర యోధునిగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ అఖండ భారత దేశానికి అందించిన సేవలు మరువలేనివి అని కొనియాడారు. మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు మీ భవిష్యత్తు కు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అనే ఉద్వేగభరితమైన పిలుపునిచ్చి దేశంలోని యువతను ఉద్యమం వైపు ఆకర్షించడంలో సఫలమైన మహా నేత నేతాజీ అని తెలియ జేశారు. ఆ రోజుల్లోనే జపాన్ జర్మనీ దేశాధినేతల తో స్నేహాలు ఏర్పరుచుకొని దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడటానికి ఆజాద్ హింద్ ఫౌజ్ అనే విశాలమైన సైన్యాన్ని తయారు చేసి బ్రిటిష్ వారి వెన్నులో వణుకు పుట్టించిన భారతీయ ధీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ త్యాగాలను భావితరాలు కూడా గుర్తుంచుకోవాలి అని విజ్ఞప్తి చేశారు. అంతిమంగా భారతీయులు అందరికీ మరణం లేని మహా నేత, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి శుభా కాంక్షలు తెలియ జేసి జేజేలు పలికారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, కె ఆంజనేయులు, షేక్ నిజాముద్దీన్, డి వెంకటేశ్వర్లు, పసుపులేటి ప్రసాద్, బసివి రెడ్డి, పిట్టి సింగా రెడ్డి, రుక్మధర రావు మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులు ఇచ్చిన విన్నపాలు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 23:**

అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజా ప్రతినిధులు ఇచ్చిన విన్నపాలు పరిష్కరించడానికి తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు ఇంటి స్థలాలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం భూములను గుర్తించి ఫిబ్రవరి28 నాటికి నివేదికలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ అవసరాల కోసం ఇచ్చి వినియోగంలో లేని భూములను తిరిగి తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో స్మశాన భూములకు అవసరమైన భూములను పరిశీలించి ప్రభత్వానికి ప్రతిపాదనలు పంపడానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రు లకు అవసరమైన భూములు పరి శీలించాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు చెప్పారు. జిల్లాలో సాగునీటి కాలువల మరమ్మతులు చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో త్రాగునీటి పధకాల మరమ్మతులు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. చీరాల మండలంలో ఎత్తిపోతల పథకం ద్వారా 4వేల500 ఎకరాలకు సాగునీరు అందించడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు సూచించారు.చీరాల కుందేరు కాలువ ఆక్రమణలు పరిశీలించాలని రెవెన్యూ,డ్రైనేజీలు అధికారులను ఆదేశించారు. మోటుపల్లి వీరభద్ర స్వామి ఆయాల యాన్ని అభివృద్ధి చేయడానికి పరిశీలించాలని దేవాదాయ శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.జాతీయ రహదారుల భూసేకరణలో నష్టపోయిన ప్రజలకు నష్టపరిహారం చెల్లించాలని అధికారులకు చెప్పారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ కృష్ణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఉమా, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుదాస్‌కి నివాళులర్పించిన పర్చూరు నియోజకవర్గ ఇంచార్జ్ గాదె మధుసూదన రెడ్డి

**చిన్నగంజాం,పెన్ పవర్,జనవరి 23**

చిన్నగంజాం మండలం, కడవకుదురు గ్రామానికి చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కీర్తిశేషులు రేవూరి ప్రభుదాస్ పెద్దకర్మ కార్యక్రమం లో పాల్గొని ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త మరియు రాష్ట్ర కార్యదర్శి



గాదె మధుసూదన రెడ్డి ఆయన వెంట చిన్నగంజాం మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వర రెడ్డి, సంతరావూరు మాజీ సర్పంచ్ చౌదరి, గోనసపూడి సర్పంచ్ రామకృష్ణ, కొల్లా వెంకట సుబ్బారావు,ఆదర్శ ప్రకాష్, కొల్లూరు గోవిందు, నల్లమోతు సుబ్బారెడ్డి,రామకృష్ణ మరియు ఉదయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఫ్లోరోసిస్ వ్యాధిపై అవగాహన





**పీసీపల్లి పెన్ పవర్ జనవరి 23**

ఫ్లోరోసిస్ నియంత్రణ మరియు నివారణ పై జిల్లా ఫ్లోరోసిస్ కో ఆర్డినేటర్ మరుగుమ్మి, దివాకర పురం గ్రామాల్లోని ప్రజలకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్వో వాటర్ ప్లాంట్ నీటిని తాగాలని సూచించారు. మరుగుమ్మి ఎంపిపి పాఠశాలలో చదువుతున్న పిల్లలకి విటమిన్ సి %ఇ% కాల్షియం ఫుడ్ యెక్క ప్రాముఖ్యతను తెలియచేశారు. కమ్యూనిటీ సర్వే నిర్వహించి అక్కడ ఉన్న ప్రజలకి డెంటల్ ఫోరోసిన్, స్కెలెటల్ ఫ్లోరోసిన్ గురించి వివరించారు : స్కెలెటల్ ఫోరేసిన్ ఉన్న వారికి వాల్కర్స్, వీల్ చైర్, హ్యాండ్ స్టిక్ అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉండేల మంజుల, హెల్త్ సూపర్వైజర్ రేణుక దేవి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాచర్ల మండల టీడీపీ కార్యాలయంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు




**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 23**

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన సందర్భంగా రాచర్ల లో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకువచ్చి నాణ్యమైన విద్యను అందజేయడంతో పాటు, రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న వ్యక్తి నారా లోకేష్ అని నాయకులు కొనియాడారు. ఈసందర్భంగా రాచర్ల జడ్పీ హై స్కూల్, మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాల లాలో 10 వ తరగతి విద్యార్థిని విధ్యర్డులకు పరీక్ష అట్ట లను పెన్నులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కటికె యోగానంద్,గోపిరెడ్డి జీవనేశ్వర రెడ్డి,నల్లబోతుల శ్రీనివాసులు, యాసం లక్ష్మీ రెడ్డి,యమా సంజయ్,దప్పిలి కాసిరెడ్డి, శిరిగిరి వెంకటపతి, భూపని కాశయ్య,పాపిశెట్టి శ్రీనివాసులు, పఠాన్ ఆఫీస్ ఖాన్,పఠాన్ సనవుల్లా ఖాన్, గుమ్మళ్ల కిరణ్, వీరచరి, సోమవరపు ఆరోగ్యం, బుడమ నాగేశ్వరరెడ్డి, కప్పేట వెంకటేశ్వర రెడ్డి, ఎస్వ శేఖర్ రెడ్డి,రమణారెడ్డి,అన్నోజి రావు,దివాకర్,బోళ్ళం ఆదినారాయణ, సిద్ధం నరసింహులు, వెంకటలక్ష్మి,బాకీ శివ,పోనదనబోయిన శ్రీనివాసులు, బొడ్డు తిరుపతి రెడ్డి,చంద్రశేట్టి , చల్లా రమణ, చల్లా రామకృష్ణ,మున్నా, రసూల్, రాజా, అనూప్,రవి, సర్పంచ్ లు సగినాల సాయిలు, చంద్ర శేఖర్, జెట్టి వెంకటేశ్వర్లు, మరియు జనసేన నాయకులు ఉలాఫ్ శంకర్, అలిసెట్టి వెంకట్, చిన్న, వెంకట్రావు, రవి, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

## చెంచు గిరిజనులకు దిగువమెట్ట చెంచుకాలానిలో ఉచిత ఆధార్ సేవల కేంద్రం ఏర్పాటు

**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 23**

వెంకట శివ ప్రసాద్, ఐ.టి.డి.ఎ శ్రీశైలం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆదేశాల మేరకు ఎ.పి.ఐ.ఓ మధుసూదనరావు, ప్రకాశం జిల్లా చెంచు గిరిజన గ్రామాల అధికారి గిద్దలూరు మండలంలోని దిగువమెట్ట చెంచు గిరిజన గ్రామంలో ఆధార్ సేవా కేంద్రం ఏర్పాటు చేసి గురువారం చెంచు గ్రామ ప్రజలకు 20 కొత్త ఆధార్ సర్వీసులు, 5 బయోమెట్రిక్ అప్డేట్స్ , 5 డెమోగ్రఫిక్ అప్డేట్ సర్వీసులు మొత్తం 30 సర్వీసులు అందజేశారు చెంచు ప్రజలకు కావలసిన మౌళిక సదుపాయాల గురించి చర్చించి వారిలో అర్హత ఉన్నవారికీ కావాల్సిన అవశ్యకపత్రాలు, ముఖ్యమైన కార్డులు డ్రైవ్ ద్వారా అందజేస్తామని వివరించారు. వారి జీవన విధానాలు మెరుగుపరచుకొనుటకు ఉపాధి హామీ పనులు వినియోగించుకోవాలని వివరించారు. ఈ క్యాంప్ ను ఆధార్ ఆపరేటరు మహమ్మద్ దవల ద్వారా సిటీ ఆధార్ సంస్థ కోర్డినేటరు కమల్ సమన్వయము తో జరిగింది. ఇక్కడ నూరు శాతం క్రొత్త ఆధార్ మరియు అప్డేట్ సర్వీసులు పూర్తి అయ్యేవరకు క్యాంపులు కొనసాగించి సేవలు అందిస్తామని తెలిపారు.



# పొదిలిలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు









**పొదిలి, పెన్ పవర్ జనవరి 23**

పొదిలిలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు గురువారం నాడు ఘనంగా జరిగాయి తెలుగుదేశం పార్టీ నాయకులు లోకేష్ బర్తడే వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు స్వీట్లు, నోటు పుస్తకాలు, పెన్నులు తదితర వాటిని పంపిణీ చేశారు స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో తెలుగుదేశం నాయకులు గునుపూడి భాస్కర్, వై వెంకటేశ్వర రెడ్డి, మీగడ ఓబుల్ రెడ్డి, ముల్లా ఖుద్దూస్, షేక్ రసూల్ మహమ్మద్, ఎస్ యాసిన్, షేక్ అల్లా బకాష్, తానికొండ వెంకట్రావు, సామంతపూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొని విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు అలాగే స్థానిక బీసీ కాలనీలో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మాజీ ఎంపీటీసీ డాక్టర్ సయ్యద్ ఇమాంస స్వీట్లు పంచిపెట్టారు అలాగే కంచర్ల శ్రీనివాసులు విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు మండలంలోని మల్లవరం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో దేశం నాయకులు వెంకటేశ్వర రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ కాకర్ల ధనలక్ష్మి తదితరులు పిల్లలకు తినుబండారాలు అందజేశారు ఈ సందర్భంగా పలువురు దేశం నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు తనయుడు, రాష్ట్ర మంత్రి, యువ ఆశా కిరణం అయినటువంటి నారా లోకేష్ పుట్టినరోజు తెలుగుదేశం పార్టీ శ్రేణులకు పండుగ లాంటిదని వ్యాఖ్యానించారు.

# తండ్రి బాటలో ప్రజాసేవలో నారా లోకేష్

## జిల్లాపరిషత్ మాజి వైస్ చైర్మేన్ డాక్టర్ మన్నే రవీంద్ర





**ఆర్ సి ఇన్ చార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జనవరి 23**

ఆంద్రరాష్ట్ర చరిత్ర రాజకీయాలలో సంక్షేమ పథకాలతో చరిత్ర సృష్టించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు తనయుడు నారా లోకేష్ తండ్రి బాటలో పయనిస్తు, అందరి మన్నన పొందాడని యువతకు ఆదర్శంగా నిలిచాడని జిల్లాపరిషత్ మాజి వైస్ చైర్మేన్ డాక్టర్ మన్నే రవీంద్ర అన్నారు.గురువారం రాష్ట్ర విధ్యాశాఖమంత్రి నారా లోకేష్ జన్మధిన వేడుకలను ఆయన ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి కుమారుడిగా అహం లేకుండా ఓ తెలుగుదేశం పార్టి కార్యకర్తగా నిత్యం పార్టి అభివృద్ది కోసం నారా లోకేష్ చేసిన కృషి మరవలేదని,నిత్యం ప్రజలతొ ఉంటు ప్రజా సంక్షేమం కోసం నూతన ఆలోచనలతో ,సరిక్రోత్త ప్రణాళికలతో రాష్ట్రాభివృద్ధి కి కృషి చేయడం అభినందనీయమని అన్నారు.రాష్ట్రంలోని పేద ప్రజల సాధక బాధలు తెలుసుకునేందుకు 226 రోజుల పాటు3,132 కిలో మీటర్ల యువగళం పేరిట చేసిన పాదయాత్రకు ప్రజలు నీరాజనం పలికారని అన్నారు. నేడు యువతరం నారా లోకేష్ నాయకత్వంలో నడిచేందుకు ఇష్టపడుతున్నారని ,భారిగా యువకులు తెలుగుదేశం సభ్యత్వం తీసుకున్నారని,ఆయన జన్మధిన వేడుకలను పండుగ వాతవరణంలో జరుపుకుంటున్నారని తెలిపారు.మంత్రి నారా లోకేష్ కు ఆయన జన్మధినశుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ యార్డుచైర్మేన్ చేకూరి ఆంజేనేయులు, మాజి మండల పార్టి అధ్యక్షులు షేక్ జిలాని,అమానుగుడిపాడు సీనియర్ నాయకులు వడ్లముడి లింగయ్య, మురారిపల్లి టిడిపి నాయకులు పోతిరెడ్డి రమణారెడ్డి, పెద్దారవీడు మండల నాయకులు వెన్న వెంకటరెడ్డి, త్రిపురాం తకం నాయకులు సీతారామయ్య,శ్రీనివాసరావు, తదితరులు పాల్గోన్నారు.

# యువతరం నారాలోకేష్ నాయకత్వాన్ని కోరుకుంటుంది

## గూడూరి ఎరిక్షన్ బాబు ఆద్వర్యంలో నారాలోకేష్ జన్మధిన వేడుకలు







**ఆర్ సి ఇన్ చార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జనవరి 23**

యువగళం పాదాయాత్రతో యువతరం ఆలోచన విధానంలో మార్పులు తీసుకువచ్చి,రాష్ట్ర అభివృద్ధిలో సంక్షేమ పధకాల అమలులో మంచి పరిపాలన అందిస్తున్న నారా లోకేష్ నాయకత్వాన్ని యువతరం కోరుకుంటుందని టిడిపి నియోజకవర్గ ఇన్ చార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు.గురువారం రాష్ట్ర విధ్యాశాఖమంత్రి నారాలోకేష్ జన్మధిన వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా పార్టి కార్యలయంలో నియోజకవర్గంలోని నాయకులతొ కార్యకర్తలతొ కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏ విధంగా రాష్ట్ర ప్రజలకోసం పరితపిస్తున్నారో సంక్షేమ పధకాల అమలుకు కృషి చేస్తున్నారో ఆయన తనయుడు నారాలోకేష్ కూడా నిత్యం ప్రజల కోసం పనిచేస్తున్నారని అన్నారు.గత ప్రభుత్వం చంద్రన్న కుటుంభాన్ని ఎంత వేధించిన కుటుంభానికి,పార్టికి అండగ ఉంటు,రాష్ట్ర ప్రజలలో ధైర్యం కల్పిస్తు,వారి సమస్యలను తెలుసుకునేందుకు 226 రోజులపాటు పాదయాత్ర చేసిన లోకేష్ నాయకత్వాన్ని అందరు బలపరిచారన్నారు. రాష్ట్రంలో విధ్యావ్యవస్థలో అనేక మార్పులు తీసుకువచ్చి నాణ్యమైన విధ్యను అందిస్తున్నారని అన్నారు.నారా లోకేష్ ఆలోచన విధానంతొ రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతు ,కుల మత బేధాలు లేకుండా అందరికి సంక్షేమ పధకాలు అందించేలా చేస్తున్నారని అన్నారు.అనంతరం బాలికల వసతి గృహం,ఓకేషన్ కోర్సు చదువుతున్న బాలికల వసతి గృహం,గురుకుల బాలికల వసతి గృహాలలో విధ్యార్ధినుల మధ్య మంత్రి నారా లోకేష్ జన్మధిన వేడుకలు జరిపి వారికి పరిక్ష అట్టలను,పుస్తకాలను పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో మండల పార్టి అధ్యక్షులు సి హెచ్ సుబ్బారావు,పట్టణ అధ్యక్షులు మస్తాన్ వలి,సీనియర్ నాయకులు శనగనారయణరెడ్డి,వయ్యావుల కేశవ్ చిట్యాలవెంగళరెడ్డి,బోగోలు వెంకటసుబ్బారెడ్డి,కాకర్లకోటయ్య,షేక్ గఫూర్ , జనసేన నాయకులు రమేష్ తదితరులు పాల్గోన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 23:**

బాపట్ల పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అందజేశారు.

**వివరాలు:**బాపట్ల పట్టణ పటేల్ నగర్ కి చెందిన వేగేశన రామకృష్ణం రాజు కి రూ. 1,97,897/-

పిట్టలవానిపాలెం మండలం మంతెనవారిపాలెం గ్రామానికి చెందిన కోలాటి కుమార్ కి రూ. 1,95,858/-

బాపట్ల పట్టణానికి చెందిన కోళ్లపూడి సింగయ్య కి రూ. 1,20,000/-

4. పిట్టలవానిపాలెం మండలం గడ్డంవారి పాలెం గ్రామానికి చెందిన పేరుంది భాను కి రూ. 39,729/-

బాపట్ల పట్నం 29వ వార్డుకు చెందిన కోట కృష్ణ కి ఎల్ఓసి రూ. 1,73,334/-

## నేడు ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

**చీరాల, జనవరి 23 ( పెన్ పవర్):**

ఒంగోలుకు చెందిన హెచ్ సి జీ ఎం ఎన్ ఆర్ క్యాన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో చీరాల ప్రభుత్వ వైద్యశాలలో శుక్రవారం ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్యాన్సర్ సెంటర్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సీహెచ్ శరత్ బాబు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిబిరంలో డాక్టర్ ఆళ్ల దీప్తి పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, రోగ నిర్ధారణ అనంతరం ఒంగోలు హెచ్ సి జీ ఎం ఎన్ ఆర్ క్యాన్సర్ హాస్పిటల్ నందు ఆరోగ్యశ్రీ ఉన్నవారికి ఉచిత క్యాన్సర్ శస్త్ర చికిత్సలు చేస్తామని, కావున చీరాల పరిసర ప్రాంతాల ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు. మరిన్ని వివరాలకు హాస్పిటల్ ఎగ్జిక్యూటీవ్ సీహెచ్. శరత్ బాబు ఫోన్ నంబర్ 96520 66322 ను సంప్రదించాలని తెలిపారు.

## అర్ధవీడులో అత్యంత వైభవంగా రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రినారా లోకేష్ 42వ పుట్టినరోజు వేడుకలు

**అర్ధవీడు, పెన్ పవర్, జనవరి 23**

ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం అర్ధవీడు మండలం అర్ధవీడు గ్రామంలో అర్ధవీడు గ్రామ టిడిపి నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 42వ పుట్టినరోజు వేడుకలను అర్ధవీడు బస్టాండు నందు అత్యంత వైభవంగా నిర్వహించారు. లోకేష్ జన్మదినం సందర్భంగా కేకును కట్ చేశారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ఐటి శాఖా మంత్రి లోకేష్ కి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఒకవైపు తన పుట్టినరోజు వేడుకలు ఉన్నప్పటికీ ఆ వేడుకలను పక్కనపెట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రజల కోసమే దావోస్ వెళ్లారని మంత్రి లోకేష్ గొప్పతనాన్ని కొనియాడారు. ఈ వేడుకలలో టిడిపి నాయకులు లాకా రమణ, మాజీ ఎంపిటిసి రంగయ్య , మోదాల శ్రీనివాసరావు , కొమెర పుల్లారావు, మోదాల సుధాకర రావు , కోనంగి శ్రీను, షేక్ రహిమాన్, అంకయ్య, నరేష్, మార్కు, రవి , సుబ్బారావు, బాల రంగయ్య అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

